

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 13 ఏప్రెల్, 2025 — 8 పేజీలు

జిల్లాకు విచ్చేసిన ఇన్చార్జి మంత్రి

విశాలాంధ్ర–రాయచోటి: అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి శనివారం ఉదయం విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు రాయచోటిలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన వివిధ విషయాలపై బీసీ జనార్దన్ రెడ్డి వారితో చర్చించారు.

జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం సందర్భంగా స్టేట్ గెస్ట్ హౌస్ కు విచ్చేసిన మంత్రి పూల బొకేలు అందజేశారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర–రాయచోటి: అన్నమయ్య జిల్లా అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో మంత్రి అధ్యక్షతన శనివారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంఎల్ఏలు షాజహాన్ భాష, అరవ శ్రీధర్, ఎస్పి విద్యాసాగర్ నాయుడు, జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్వో మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రెవిన్యూ, పిజిఆర్ఎస్, రీ సర్వే 1,2 దశలు, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఆర్డబ్ల్యూఎస్, గనులు భూగర్భం, గృహ నిర్మాణం, డ్వామా, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్, పర్యాటకం, పాఠశాల విద్య, నైపుణ్యాభివృద్ధి, అటవీ, పరిశ్రమలు, టిడ్కో, చేనేత జౌళి, ఏపీఎస్పీడీసీఎల్, జాతీయ రహదారులు, జల వనరులు, డిఆర్డిఏ, పౌరసరఫరాలు–దీపం 2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ ప్రజారోగ్యం, సహకారం, ఎక్సైజ్, రవాణా, సంక్షేమం, కార్పొరేషన్స్ తదితర శాఖల అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి సాధనకు సమన్వయంగా కృషి చేద్దాం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమించి నా మీద పెద్ద బాధ్యత పెట్టడం జరిగిందని, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో నాలుగు స్థానాలలో ఎన్డీఏ కూటమి విజయం సాధించేందుకు సహకరించిన అన్నమయ్య జిల్లా ప్రజలందరికీ ఎన్డీఏ ప్రభుత్వం తరఫున మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. మార్చి 25,26 తేదీలలో జరిగిన మూడవ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అలాగే జిల్లాలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలు, విద్య, వైద్యము, ఇలా అన్ని అంశాలపై రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఇతర ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో కూలంకషంగా చర్చించి అన్నమయ్య జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలుపుకుంటున్నాను. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ కొద్ది నెలల కాలంలోనే ఏవైతే ప్రజలకు అందాలో, సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నాం. గ్రామసీమల్లో వెలుగులు నింపడానికి పల్లె పండుగ కార్యక్రమంలో రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి సౌకర్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జిల్లాలో సుమారు 65 లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందజేస్తున్నాం. ప్రభుత్వ నేతృత్వంలో విద్య, ఐటీ రంగాల అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రిని కోరారు. మొదట గత నవంబర్ మాసంలో జరిగిన మొదటి అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం ఇంఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరుగుతోందన్నారు. జిల్లా మంత్రితో పాటు శాసనసభ్యులు, ఎంఎల్సీలు అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యల కార్యాచరణ నివేదికను సభ్యులకు అందజేశామన్నారు. ఈ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కదిలిన రాములోరి రథచక్రాలు

జైశ్రీరామ్ నినాదాలతో మారు మ్రోగిన ఒంటిమిట్ట

వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం



విశాలాంధ్ర -ఒంటిమిట్ట: రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జైశ్రీరామ్ నినాదాలతో మారు మ్రోగిన ఒంటిమిట్టఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్టను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కడప జిల్లా ఒంటిమిట్ట క్షేత్రంలో శ్రీ సీతారామ కళ్యాణం విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలపై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో జె. శ్యామలరావు, కడప కలెక్టర్ శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉందని, పెరుగుతున్న యాత్రికుల సంఖ్యకు తగినవిధంగా సౌకర్యాలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒంటిమిట్ట క్షేత్రం అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తిరుపతి కాణిపాకం–తాళ్లపాక , గండికోట (నైట్ హాల్ట్) – ఒంటిమిట్ట మరియు శ్రీ కాళహస్తి, సర్క్యూట్‌లను 2 రోజుల/3 రోజుల పర్యటనతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని టీటీడీ, టూరిజం శాఖకు ఆదేశం. ఒంటిమిట్ట చెరువును సుందరీకరించి, బోటింగ్ సౌకర్యంతో మధ్యలో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు . టీటీడీ, దాతలు, ప్రయివేట్ ఆపరేటర్ల ద్వారా ఒంటిమిట్టలో వసతి మెరుగుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మిగిలిన ఆలయ పునరుద్ధరణ పనులన్నీ సహాయంతో చేపట్టాలని సూచించారు, రామతీర్థం, లక్ష్మణ తీర్థం తీర్థాల యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ అభివృద్ధి. రామాయణం, హిందూత్వ విలువలను తెలిపే విధంగా పోతనగిరి పై శ్రీరామ ప్రాజెక్టు ఒంటిమిట్టలో భక్తులందరికీ నిత్యాన్నదానం ప్రారంభించేందుకు అన్నప్రసాద భవనం నిర్మాణం చేయాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రమాదమా.. హత్యా.. ?

మృతురాలి వద్ద ఉన్న రూ.2 లక్షల నగదు, బంగారు నగలు మాయం

గంజాయి బ్యాచ్ నిర్వాకంగా అనుమానం

విశాలాంధ్ర- మదనపల్లె : వ్యాపారం చేసుకుని జీవనం సాగించే ఓ మహిళ శనివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అయితే ఆమె రోడ్డు ప్రమాదంలో చనిపోయిందా లేక ఆమె వద్ద ఉన్న నగలు, నగదు దోచుకునేందుకు హత్య చేసి, ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారా అనే అనుమానాలు కలకలం రేపుతున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, చంద్రా కాలనీకి చెందిన లేట్ రెడ్డప్ప భార్య గంగులమ్మ (65) ఊరూరా తిరిగి బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు విక్రయించే వ్యాపారం చేసుకునేది. కాగా ఈమె చెల్లెలి కుమారుడు, కొత్తిండ్లు లో ఉంటున్న వెంకటరమణ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరాడు. అతన్ని పరామర్శించి వైద్యానికి అవసరమైన నగదును ఇచ్చేందుకు రూ.2 లక్షలు నగదు తీసుకుని శనివారం ఉదయాన్నే

2లో

పీలేరులో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర– పీలేరు పీలేరు పట్టణంలో సుదీర్ఘకాలంగా అగ్రగామిగా ఉన్న శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించిందని కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఇంటర్ ఫలితాలలో తమ కళాశాలలో పీలేరు పట్టణంలోని తమ విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఎంపీసీలో యాస్మిన్ 988 పూజిత 980, రెడ్డి లక్ష్మి 979,బైపిసి విభాగంలో రూపిక 973 ఇషా 973 షర్మిన్ 965 గౌసియా 960, సిఈసి విభాగంలో ఉష 962 పల్లవి 958 గిరిష్మా 957 అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో రెడ్డిలోహిత్ 461 హరి 452 హేమశ్రీ 450 బైపీసీ విభాగంలో సాదిక్ 427 ఫిర్ దోస్ 423 సిఈసి విభాగంలో తస్లీమ్ 466 పద్మజ 456 మార్కులు సాధించి వందకు వంద శాతం ఫలితాలు సాధించిన ఏకైక సంస్థ పీలేరు శ్రీ చైతన్య విద్యా సంస్థలదేనని కొనియాడారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన కళాశాల కరస్పాండెంట్, డైరెక్టర్ లు అధ్యాపకులు తల్లిదండ్రులు, విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రాజంపేట అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించండి

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర –రాజంపేట: రాజంపేట నియోజకవర్గ అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు కోరారు. శనివారం రాజంపేట పర్యటనకు వచ్చేసిన సందర్భంగా ఆయనను ఆర్ అండ్ బి అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వివరాలతో కలిపి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిపై సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి రాజంపేట అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప శివారులో ఉన్న పద్మావతి వృద్ధాశ్రమం నందు ఆశ్రయం పొందుతూ అనారోగ్య కారణాలతో కడప రిమ్స్ ఆసుపత్రిలో చేరిన రామసుబ్బమ్మ వయస్సు 80 సంవత్సరములు అనే వృద్ధురాలు అనారోగ్యంతో శనివారం మరణించింది.ఆమెకు అంత్యక్రియలు చేయడానికి ఎవరు లేకపోవడంతో కడప నగర శివారులో ఉన్న పద్మావతి వృద్ధాశ్రమం నిర్వాహకులు శ్రీ రాంబాబు స్వామి. మేము సైతం సేవా సంస్థ వారిని సంప్రదించగా ఆయన విజ్ఞప్తి మేరకు ఆమెను తమ ఆత్మబంధువుగా భావించి హిందూ సాంప్రదాయం ప్రకారం కడప నగరం మోచంపేట లోని హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగిందని మేము సైతం. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు అయోవారయ్య తెలిపారు. ఈపుణ్య కార్యక్రమంలో రాము, అయ్యవారయ్య, రామలోకం, రామరాజు,నీలకంఠ,నరసింహ, నాగేశ్వరరావు, గురువయ్య,పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర –ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ ఘట్టం విజయవంతంగా, ఎలాంటి చిన్న ఘటనకు తావులేకుండా ముగిసేలా అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ.పి.ఎస్పీ, సివిల్, ఏ.ఆర్, ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బంది, జిల్లాలోని ఇతర ప్రత్యేక విభాగాల సిబ్బందిని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమంకు పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరైన నేపథ్యంలో సజావుగా నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, అంకిత భావం, సమయస్ఫూర్తి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అందరి సమష్టి కృషి కారణంగానే విజయవంతంగా, ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించగలిగామని ఎస్.పి తెలిపారు. ముస్ముందు కూడా ఇదే స్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించడం, ప్రసాదాల వితరణ కౌంటర్లు, గ్యాలరీ, ఆలయ క్యూ లైన్ల వద్ద బందోబస్తు విధులు నిర్వహించిన సిబ్బందిని ఎస్.పి అభినందించారు. పోలీస్ శాఖ విజయవంతంగా విధులు నిర్వహించేలా సమన్వయంతో కృషి చేసిన టి.టి.డి, ఫైర్, రెవెన్యూ, ఏ.పి ట్రాన్స్కో, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదమా.. హత్యా..

(మొదటి పేజి తరువాయి) బయలుదేరింది. స్థానికంగా ఉన్న ఓ ఆటోను ఎక్కి ఆర్టీసీ బస్టాండ్ లో దింపాలని కోరింది. అతను అక్కడికి తీసుకెళ్లకుండా చిత్తూరు బస్టాండ్ నుంచి నిమ్మనపల్లె రోడ్డు లోని రామాచార్లపల్లి వైపు తీసుకెళ్లాడు. ఇంతలో ఏమి జరిగిందో ఏమో రోడ్డు పక్కన ఓ రాయికి ఢీ కొట్టినట్లు చెబుతున్నాడు. ఈ ప్రమాదంలో ఆటోలోని గంగులమ్మ కిందపడి చనిపోయిందని చెబుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించి, ఆటోను స్వాధీనం చేసుకుని, డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

మహిళ మృతి పట్ల ఎన్నో అనుమానాలు

ఆటో ఎక్కిన మహిళను ఆర్టీసీ బస్టాండుకు తీసుకెళ్లకుండా రామాచార్ల వైపు ఎందుకు తీసుకెళ్లాడు. ఒకవేళ నిజంగా ప్రమాదం జరిగి అందులోని మనిషి చనిపోతే ఆటో పాక్షికంగానైనా దెబ్బ తినాలి, డ్రైవర్ కు గాయాలు కావాలి. అయితే ఇక్కడ మాత్రం చనిపోయిన గంగులమ్మ ఒంటిపై తీవ్ర రక్త గాయాలు ఉండగా, ఆటో ఏమాత్రం దెబ్బ తినలేదు, డ్రైవర్ కు గాయాలు కాలేదు. పైగా మహిళ వద్ద ఉన్న నగదు, నగలు మాయమయ్యాయి. దీనిని బట్టి చూస్తే ప్రమాదామా.. లేక హత్యా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. గంజాయి బ్యాచ్ చేసిన దురాగతమేనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

మా అమ్మను హత్య చేసి నగలు, నగదు దోచుకున్నారు.

మా అమ్మను హత్య చేసి నగదు, నగలు దోచుకున్నారని మృతురాలి కుమార్తె రెడ్డెమ్మ, అల్లుడు ఆనంద్ లు ఆరోపిస్తున్నారు. రూ.2 లక్షల డబ్బుతో ఆస్పత్రికి బయల్దేరిన మా అమ్మను ఆటో డ్రైవర్ ఆర్టీసీ బస్టాండ్ కు తీసుకెళ్లకుండా దారి మళ్లించి, రామాచార్లపల్లి వైపు ఎందుకు తీసుకెళ్లారని ప్రశ్నించారు. ఇది ఒకరు చేసిన పని కాదని, ముగ్గురో, నలుగురో కలిసి హత్య చేసి ఆమె వద్ద ఉన్న నగదు, నగలు దోచుకుని ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని వాపోయారు. ఆటో డ్రైవర్ ఒకడే అయితే మా అమ్మ ప్రతిఘటించేదని, గంజాయి బ్యాచ్ ఓ ముఠాగా ఏర్పడి ఈ దురాఘతానికి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. పైగా మా అమ్మ ఒంటి నిండా, తలపైన, బలమైన గాయాలు ఉన్నాయని, ఆటో ఏమాత్రం దెబ్బ తినలేదని, డ్రైవర్ కు చిన్న గాయం కూడా కాకపోవడం ఏంటని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు లోతుగా విచారించి మాకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు.

హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులుగా మోహనకృష్ణ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ అండ్ షోషల్ జస్టిస్ సంఘం అద్వర్యంలో కోడూరు మండల అధ్యక్షులుగా రెడ్డివారిపల్లి చెందిన ఇరువూరి మోహనకృష్ణ ను నియమించామని నేషనల్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా అధ్యక్షులు షేక్ జుబైర్ పాత్రికేయులకు తెలిపారు. శనివారం కోడూరు టౌన్ లోని మసీద్ పక్క సందులో ఉన్న హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యాలయంలో మోహనకృష్ణ కు నియామక ఉత్తర్వులు, ఐడి కార్డు అందజేసి అభినందించామన్నారు. ఈ సందర్భంగా జుబైర్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కు సంబంధించిన నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించరాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ ప్రముఖ సీనియర్ నాయకులు మౌలా పఠాన్, కుక్కలదొడ్డి గ్రామానికి చెందిన నాయకులు షేక్ అల్లావుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి సౌందర్య, జిల్లా సెక్రటరీ శివ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే పసుపు శ్రేణుల లక్ష్యం

భూమనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర–రాజంపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పసుపు శ్రేణులు కృషి చేయాలని రోడ్లు, భవనాల శాఖామంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాజంపేటలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న ఆయన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శక్తివంతంగా ఉందని అన్నారు. వైకాపాకు చెందిన మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహార శైలిపై ఆయన మండిపడుతూ కరుణాకర్ రెడ్డి టీటీడీని భ్రష్టు పట్టించాడని, తిరుమల తిరుపతి దేవస్థానంలోని గోశాలలో 100 గోవులు మృతి చెందినట్లు అసత్య ఆరోపణలు చేశాడని అన్నారు. వయసు పైబడిన రీత్యా అనారోగ్యంతో ఒకటో రెండో గోవులు మృతి చెందడం సహజమే కానీ, 100 గోవులు ఒకేసారి మృతి చెందితే కనీసం దుర్వాసన రాకుండా ఉంటుందా అని ప్రశ్నించారు. లేనిపోని అబద్ధాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకే గోశాల నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. భూమన ఒక నాస్తికుడని, అతనికి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పై మాట్లాడే అర్హతే లేదని అన్నారు. సామాన్య ప్రజలను రెచ్చగొట్టే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం పై అసత్య ఆరోపణలు చేసినందుకు భూమన కరుణాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా బ్రాంచ్ సర్వ సభ్య సమావేశం

పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర–కడప: కడప నగరంలోని నబికోటలోని కింగ్ ప్యాలెస్ నందు పబ్లిక్ ఎల్తుండు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ 31 94 జిల్లా కడప వారు జిల్లా అధ్యక్షులు వై. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ సమావేశం జరుగును కావున సభ్యులందరూ హాజరుకావాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ సర్వసభ్య సమావేశమునకు రాష్ట్ర సంఘం నుండి ముఖ్య అతిథులు హాజరవుతున్నారు. రాష్ట్ర అధ్యక్షులు జి ఆస్కారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డీ.కే .సాగర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జంబారపు అహరున్, రాష్ట్ర కోశాధికారి యస్.బాబా సాహెబ్ మరియు అనంతపురం కర్నూలు చిత్తూరు కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారు. ఈ క్రింద ఉద్యోగుల సమస్యలు చర్చించి వాటిని పరిష్కారం గూర్చి, ఇప్పుడు అవి నీటుగా అక్షరాలు తీర్మానములు చేయడము మరియు అధ్యక్షుని అనుమతితో ఇతర అంశములు చర్చించడం జరుగుతుంది.సమస్యలు:.ఫీల్డ్ స్టాఫ్ కు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయడం గురించి,జి ఓ ఎం ఏస్ నంబర్ 143 ను 32 సవరణల గురించి, సంచాలయములో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని పూర్తి ఆరోగ్య శాఖకు గ్రెడ్లు మార్చుట గూర్చి. యాప్ పనిబారాన్ని తగ్గించుట గూర్చి, కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ సర్వీసు వారిని రెగ్యులర్ చేయాలి.ల్యాబ్ టెక్నీషియన్ల ఎన్ హెచ్ ఎం పనిచేయువారు జీతభత్యములు సవరించుట వారికి 23% ప్రకారంగా రెండు నరేష్ ఇవ్వాలి.రీ డిప్లయ్ మెంట్ లోని రెగ్యులర్ ఆరోగ్య కార్యకర్తలను రిలీవ్ చేయాలి అంతకుముందు జీతం తీసుకుంటున్న సెంటర్లలో. వైద్య ఆరోగ్యశాఖ నాలుగోవ జోన్ లోని కడప కర్నూలు చిత్తూరు మరియు అనంతపురంలోని అన్ని కేటగిరీల సీనియారిటీ ప్రకారంగా (ఆర్ ఓ ఆర్) రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కౌన్సిల్ ద్వారా కడప రీజినల్ డైరెక్టర్ ఇవ్వాలని గూర్చి. ఏఎన్ఎం గ్రేడ్ 3 వారికి వైద్య ఆరోగ్యశాఖ విధులు తప్ప ఇతర విధులను అప్పచెప్పరాదని జిల్లా అధ్యక్షులు వై. శ్రీనివాసులు రెడ్డి,జిల్లా సెక్రెటరీ ఎస్. ఎం .డి మహబూబ్ భాష పేర్కొన్నారు.

బ్రహ్మంగారి ఆరాధన పోస్టర్లను ఆవిష్కరించిన పుట్టా

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు సందర్భంగా మైదుకూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వాల్ పోస్టర్లను విడుదలఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతల మీదుగాశనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి ఆరాధన మతపరంగా గొప్ప ప్రాధాన్యత కలిగి ఉందని, భక్తుల పాల్గొనదగిన మహోత్సవంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణ అనంతరం బ్రహ్మంగారి మఠం ఆలయం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఎమ్మెల్యేను అధికారికంగా ఆరాధన కార్యక్రమానికి ఆహ్వానించారు. అదేవిధంగా మండల కేంద్రంలో కళ్యాణ మండపం మరియు పోలేరమ్మ గుడి వద్ద చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో దివంగత మఠాధిపతి కుమారుడు వెంకటాద్రి స్వామి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పూజ శివ యాదవ్ తో సహ పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరిసిన ఆణిముత్యాలు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలకేంద్రంలోని జూనియర్ ప్రభుత్వ కళాశాల,దిన్నెపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల, అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాల లో గడిచిన మార్చిలో జరిగిన జూనియర్, మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం రాసిన పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులు సాదించి ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించారు.కాలేజీల వారీగా ఆదర్శ పాఠశాలలో చదువుతున్న సుస్మిత 1000 మార్కులకు 960 మార్కులు తెచ్చుకుని జిల్లాలో రెండో స్థానం.అలాగే హిమశ్రీ950, దివ్యశ్రీకి 877 మార్కులు.ఉదయ్ కిరణ్ 948 మార్కులు, మొదటి సంవత్సరం 470 మార్కులకు 448, ధరణి 440 కి 368, జీవన కుమారీ,సంజీవరెడ్డికు 371 మార్కులు సాధించారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న గగన్ 915, వైష్ణవి 903, చందు 841, ప్రథమ సంవత్సరం చదువుతున్న గీత 500 మార్కులకు 432 ,అమీత్ కుమార్ 410 , కస్తూరిబా గాంధీ పాఠశాల లో రెండో సంవత్సరం జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు శ్రవంతీ 1000 మార్కులకు 910 , అశ్విని 883,అములు 853 మార్కులు మొదటి సంవత్సరం 500 లకు తులసి 427, మౌనిక 418,స్వప్న 410 మార్కులు సాధించారు..

ఇంటర్ ఫలితాల్లో శ్రీకృష్ణారెడ్డి కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర– మదనపల్లె : – మదనపల్లె పట్టణంలోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. మొదటి, ద్వితీయ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 989 మార్కులు సాధించి టాప్ ర్యాంకులో నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు హాసిని 462, భరత్ కుమార్ 462, మహతి 461, మధురాని 461, జ్యోతి స్వరూప్ రెడ్డి 461, నిఖిల్ చక్ర 460, హఫ్స కౌసర్ 429, హర్షియా జైనబ్ 428, మహమ్మద్ అష్ఫక్ 428, ప్రియ 477, మోక్షిత 459, పవిత్ర 445 మార్కులతో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వెంకట సాయి దీపక్ 989, హరిత 989, జాహ్నవి 986, సాయి సిద్దిక్ష 984, సుఫియాన్ 984, కావ్యశ్రీ 983, స్పందన 979, లావణ్య 941, నవ్యశ్రీ 897, మదనమోహన్ 937 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అభినందించారు. విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి యర్రగుంట్ల పరిధిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులుగా బంధువులు ఎవరూ లేకపోవడంతో యర్రగుంట్ల రైల్వే పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సుభహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం నాడు సాయంత్రం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్, అహమద్ హుస్సేన్, కృపఅగ్ని షారూన్(ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్‌బాబు, శ్రీరామ్, ప్రసన్నకుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్ల విస్తరణలో అధికార దర్పం - ఆక్రమిత రూములు తొలగించని అధికారులు

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రోడ్ల విస్తరణ పనులలో అధికార దర్పాన్ని ప్రదర్శించి కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రూములు తొలగించకుండా రోడ్ల విస్తరణ, కాలువ నిర్మాణాలు చేపట్టడం అధికార దర్పానికి నిదర్శనం అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ కాలువ నిర్మాణ పనులను సక్రమంగా చేపడితే ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న శివచంద్రారెడ్డి రూములు పూర్తిగా పడగొట్టాలని కేవలం 2అడుగులు మాత్రమే మిగులుతుందన్నారు. శివచంద్రారెడ్డి రూములు వదిలేసి కాలువ నిర్మాణ పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాలువ పనులు చేపట్టడంలో అందినకాడికి దోచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, కొండారెడ్డి, శివచంద్రారెడ్డిలు మూకుమ్మడిగా కుమ్మక్కై కాలువ నిర్మాణం విశయంలో చీకటి ఒప్పందం కుదుర్చుకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ఆర్టీసి బస్టాండు వద్ద సర్వే నెంబర్ 154, 156–బిలో 1976లో సబ్ డివిజన్ చేసి 1978లో అవార్డు ప్రకటించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ కోసం ల్యాండ్ ఎంక్వైరి కూడ జరిగిందన్నారు. శివచంద్రారెడ్డి కట్టిన రైములు అక్రమం అన్నారు. ఒక పక్క అప్రజాస్వామికంగా ప్రజలకు చెందిన సొంత స్థలంలో రూముటుంటే కొట్టేశారని పేదలకు ఒక న్యాయం, అధికార పార్టీకి చెందిన వారికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఓబులకొండయ్య, పార్వతమ్మలకు చెందిన అరసెంటు స్థలంలో రూం ఉంటే పడగొట్టారని అక్కడ 7రూములు ఉంటే 3రూములు తొలగించి 4రూములు తొలగించక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పేదలైన ఓబుళకొండయ్య, పార్వతమ్మలకు అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బాధితులు పార్వతమ్మ, ఓబులకొండయ్య, మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు అన్నదాత చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో అనాధలకు, పేదలకు అన్నదానం చేయాలనే దురసంకల్పంతో అన్నదానాన్ని ప్రారంభించిన అన్నదాన సృష్టికర్త తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. స్వీటు బెల్లం పాయసం, వైట్‌రైస్, ఆకుకూర పప్పు, పెరుగన్నం, పల్లీల చట్నీ, అరటి పండ్లు దాదాపు 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పౌర్ణమి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని టూ టౌన్ బైపాస్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చందమ్మ తల్లి పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద దాదాపు 300మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

విజ్ఞాన్ కళాశాల విధ్యార్ధినిల ప్రతిభ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలోని విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు అద్భుత ప్రతిభ చూపించి మంచి ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ ఆలీ అక్బర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఖాజా మొయినుద్దీన్‌లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.మునిస్పందన 470కి 466, పి.ఆయేషా ఖాన్–464, బైపీసీ విభాగంలో ఎస్‌బి రాలియా బన్ని 440కి 426, ఎస్.అర్షియా 422, సీఈసీ విభాగంలో ఎస్.ఫౌజియా 500కి 474, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.సాదియా 1000కి 984, చాను 976, సీఈసీ విభాగంలో వసీమా సుల్తానా 1000కి 948, కరిష్మా 941 మంచి మార్కులు సాధించారని కళాశాల విద్యార్థినిలు కరస్పాండెంట్ ఆలీ అక్బర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఖాజా మొయినుద్దీన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర–రాయచోటి రూరల్: శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 31 వ వార్షిక తిరుణాల మహోత్సవం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణం, బొట్లచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన ఎడ్ల బండలాగుడు పోటీలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆంజనేయ స్వామిగుడిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు అర్చక స్వాములు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎడ్లబండలాగుడు పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా రాయచోటి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికిశాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో

వివేకానంద జూనియర్ కాలేజి విజయ దుందుభి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో జమ్మలమడుగు పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు.సీనియర్ బైపీసీ నందు పి.రెహానా బీ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు మరియు టౌన్ ఫస్ట్ గా నిలిచామన్నారు.సీనియర్ ఎంపీసీ నందు డి.సుజిత్ రెడ్డి 980/1000 మార్కులు, సీనియర్ సిఈసి నందు టీ.వైష్ణవి 940/1000 మార్కులు సాధించామన్నారు.జూనియర్ ఇంటర్ బైపిసి ఫలితాలలో ఎస్. అక్షయ 433/440 టౌన్ ఫస్ట్,డి.అఫ్సర బేగం 431/440 టౌన్ థర్డ్ సాధించామన్నారు.జూనియర్ ఎంపీసీ నందు కె.పూజిత మరియు కె.విజయ చరణ్ 460/470 టౌన్ థర్డ్ జూనియర్ సీఈసీ నందు టీ. హర్షిత 461/500 టౌన్ సెకండ్ మార్కులు సాధించిన కళాశాల ఆణిముత్యాలకు ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ గురుకుల విద్యార్థినీల విజయం

విశాలాంధ్ర-లింగాల: గ్రామీణ విద్యకు గర్వకారణం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీ విజయం సాక్ష్యంగా నిలిచింది. లింగాల మండలం ఇప్పట్ల సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో తమదైన ప్రతిభను చాటి వందశాతం విజయం సాధించారు. ఈ అద్భుత ఫలితాలు ప్రభుత్వ గురుకుల విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింతగా పెంచాయి. కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతమ్మ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్‌లో బైపీసీ గ్రూపులో చదువుతున్న విద్యార్థిని సి. భావన 925 మార్కులు సాధించగా ఎంపీసీ గూప విద్యార్థిని చైతన్య 887 మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. మొత్తం 57 మంది సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థినులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులు కావడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. అదే విధంగా మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన 66 మందిలో 62 మంది ఉత్తీర్ణత సాధించడం కూడా మరో విజయంగా భావిస్తున్నామన్నారు. గురుకులంలో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచేందుకు ప్రత్యేక అధ్యయన సమయాలు, దైనందిన పరీక్షలు, మానసికంగా ధైర్యం కలిగించే మార్గదర్శకత అందించామన్నారు. టీచర్లు ప్రతిరోజూ విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని బోధిస్తున్నారు. వారి అంకితభావం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమ య్యాయి," అని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

స్థానిక లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా అంతే స్థాయిలో ప్రతిభ చూపించారు. ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన 67 మందిలో 55 మంది ఉత్తీర్ణత సాధించగా, రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన 50 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు. ఇది ప్రభుత్వ కళాశాలల శ్రమను ప్రతిబింబించే ఫలితంగా నిలిచిందన్నారు. ఈ రెండు కళాశాలల ఫలితాలు చూస్తే అత్యుత్తమ విద్యను అందించవచ్చని స్పష్టంగా నిరూపించాయి.

కారు బోల్తా- తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-నందలూరు : కడప - చెన్నై జాతీయ రహదారిలోని నందలూరు వద్ద శుక్రవారం రాత్రి చెయ్యేరు బ్రిడ్జి మీద టైరు పగలడంతో అదుపుతప్పి కారు బోల్తా పడింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి పెను ప్రమాదం తప్పింది. ఖమ్మం నుండి తిరుమలకు వెళ్తున్న తోటకూరి నరేష్ కుటుంబం ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా టైరు పగిలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

జనసేన నాయకులు మురళి సహకారంతో మజ్జిగ వితరణ

విశాలాంధ్ర -బద్వేలు : మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శనివారం మధ్యాహ్నం అన్నా క్యాంటీన్ వద్ద మంచినీటి చలివేంద్రం ఆవరణంలో సుమారు 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని జనసేన సీనియర్ నాయకులు తుడిమెల్ల మురళీకృష్ణ వారి సహకారంతో పలువురికి సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, జనసేన నాయకులు సురేంద్ర, భాస్కర్, జనార్ధన్ రెడ్డి చిన్ని సుబ్బారావుతో పాటు పలువురి చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం మజ్జిగ వితరణకు సహకరించిన మురళీకృష్ణ శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది, వేసవికాలంలో పలువురు దాహార్తి తీర్చుట కొరకు చలివేంద్రం ద్వారా మంచినీటిని అందించడమే కాకుండా ప్రతిరోజు దాతల సహకారంతో మజ్జిగ వితరణ నిర్వహించడం సంతోషకరమని పలువురు సంతృప్తి వ్యక్తం చేస్తూ మురళీకృష్ణను అభినందించారు.

నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారాన్ని కృషి చేయండి

విశాలాంధ్ర- నందలూరు : రాజంపేట నియోజవర్గంలోకి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరినట్లు మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీ సీత రాముల వారి కళ్యాణము సందర్భంగా ఒంటిమిట్టకు వచ్చిన నారా చంద్రబాబునాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేయడమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు చమ్మర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లోగా ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు

శ్రీనివాసులు రెడ్డి, మాధవి రెడ్డిలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భక్తుల మనోభావాలను గుర్తించి రెండు నెలల లోగా ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చే పట్టనున్నట్లు కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శనివారం కడప నగరం మాసాపేట ప్రాంతంలో గతంలో రోడ్డు నిర్మాణ పనుల కారణంగా కూల్చివేసిన రామాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఆలయాన్ని తొలగించారన్నారు. అయితే ఆ తర్వాత ఆలయాన్ని నిర్మించాల్సి ఉండగా ఈ విషయాన్ని వారు విస్మరించారన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులు మంజూరు చేయించి స్థానిక భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని భావించి పనులు ప్రారంభించామన్నారు. శ్రీ సీతారాములు, శ్రీభవాని శంకర, శ్రీ పోలేరమ్మ తల్లికి సంబంధించిన ఈ మందిరాన్ని రెండు నెలల్లో పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తేవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు వివరించారు. అలాగే కడప నగర వాసుల భద్రతతోపాటు అభివృద్ధి విషయంగా అన్ని చర్యలు చేపట్టి కడపను అన్ని విధాల తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఆలయ కాంట్రాక్టర్ సమ్మెట శంకరయ్య, జనసేన నాయకులు తుంగ రమణయ్య, మాసాపేట శివ, బండారు శివకేశవ, పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, మాసాపేట ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో
ఆర్ఆర్‌జిఆర్ కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర- గాలివీడు: మండల కేంద్రంలోని ఆర్. రాజగోపాల్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ జయచంద్రా రెడ్డి తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 954 హర్షిక సి.ఇ.సి లో ఎంపీసీలో ఉన్నిస 940 ,చందన 930 మొదటి సంవత్సరం ఎంపీసీలో,తశ్మీయ 438, అనిత 423 మిగతా గ్రూపుల్లో ఉత్తమ మార్కులు సాధించారనీ ఆయన తెలిపారు..అనంతరం ప్రిన్సిపాల్ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్లో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కళాశాల లో అన్ని సబ్జెక్టులకు నిపుణులైన అనుభవం కలిగిన అధ్యాపకులు పనిచేస్తున్నారని వివరించారు. గతం విద్యా సంవత్సరం లో అత్యుత్తమ ఉత్తమ మార్కుల సాధించి తమ విద్యార్థినులు కళాశాల పేరు ను జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలతో నిలిపారన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఇంగ్లీష్ మీడియం గ్రూపులు కలవని, కావున విద్యార్థులు తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను కళా శాలలో సంప్రదించి సలహాలను పొంద వలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

యోగేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి ఏర్పాటు
ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీదేవి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోనే మల్లెపల్లె పంచాయతీలో శ్రీరామ్ నగర్ కాలనీలో వేసవిని ఉద్దేశించి యోగేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి తాగునీటి వరకు ట్యాంక్ ని ఏర్పాటు చేశారు అందులో భాగంగానే నూతనంగా ప్రారంభోత్సవానికి స్థానిక సర్పంచ్, చిలమల లక్ష్మీదేవి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ భర్త, చిలమల నారాయణ యాదవ్ తో కలిసి వారిచేతుల మీదగా ప్రారంభం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగేంద్ర ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ గుడిమే స్వామినాథం వారి ఆధ్వర్యంలో మల్లెపల్లె పంచాయతీలోనే శ్రీరామ్ నగర్ కు వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాలనే లక్ష్యంతో గ్రామాలలో ప్రత్యేకంగా తాగునీటికి నూతనంగా ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగానే మల్లెపల్లి పంచాయతీ శ్రీరామ్ నగర్ లో మల్లెపల్లె పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మాజీ ఎస్ సెల్ మండల అధ్యక్షుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో
రీజెన్సీ నలందా విద్యార్థుల జయభేరి

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట రీజెన్సీ నలందా విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో జయభేరి మోగించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను రీజెన్సీ నలందా విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి. ఎన్ నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా జిఎన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడు రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ ఫలితాలలో నలంద విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూనే వస్తున్నారన్నారు. మంచి ఫలితాలు సాధించినందుకు కళాశాల అధ్యాపకులను, సి ఎ ఓ గుడూరు విజయ్ చందును, ప్రిన్సిపాల్ సాదు సుబ్బరాయుడును ఆయన అభినందించారు. భవిష్యత్తులో కళాశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు మరింత కృషి చేసి రాష్ట్రంలోనే రీజెన్సీ నలందా విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సీఈఓ విజయ్ చందు మాట్లాడుతూ మొదటి సంవత్సరము ఎంపీసీ విభాగం లో బి.శివ లక్ష్మి, జి.నవ్యశ్రీ లు 465/470, ఇద్రిజ్ 464/470, బైపీసీ విభాగం లో రుక్సానా బేగం 431/440, సీఈసీ విభాగం లో కె.ధృతిక 471/500 దక్కించుకోగా, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో 987/1000, బైపీసీ విభాగం లో 988/1000 జే. మల్లిక, టీ.తేజస్వినిలు, సిఈసి విభాగం లో ఎన్.సంధ్య 975/1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అనంతరం అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలోని పరిధిలో ఉన్న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల) నందు ఈరోజు వెల్లడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం వారు 100% ఫలితాలు మొదటి సంవత్సరం వారు 93 శాతం ఫలితాలతో విద్యార్థులు విజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. బైపీసీలో సిద్ధార్థ 374 మార్కులు వచ్చాయి. ద్వితీయ సంవత్సరంలో జయ సూర్య ఎంపీసీ నందు 790 మార్కులు మొదటి స్థానం, ఎర్రంపల్లి మణిదీప్ కుమార్ 816 మార్కులతో బైపీసీ భాగంలో మొదటి స్థానాన్ని సాధించారు. మంచి ఫలితాలు సాధించిన దుకు గాను ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తోటి అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపాల్ సుబ్బరామయ్య లెక్చరర్లు గురు రత్నం, హిదాయతుళ్ల,బసిరెడ్డి, ప్రవీణ్ కుమార్, మహేంద్ర, నాగభూషణం, నాగసుబ్బారెడ్డి,రాహుల్, శ్రీనివాసులు,పద్మనాభ మూర్తి,బొల్లు రామమోహన్, అశోక్, రాజేష్, మహేష్, తిరిపాల్, సూపరింటెండెంట్ మనోహర్, సుభాన్, సత్యం, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో రాజకీయ దొంగలు పడ్డారు

- వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణంలో రాజకీయ దొంగలు పడ్డారని రాష్ట్ర వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన రాజకీయ నాయకులు దొంగతనాలకు పాల్పడిన సంఘటన జరగలేదు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాలో రాములవారి కల్యాణంలో పాల్గొంటే రాయచోటి పట్టణంలో మంత్రి అనుచరులు దొంగతనాలకు పాల్పడ్డారని విరుచుకుపడ్డారు. తాము రోడ్డు పని కోసం కంకర ఇతర మెటీరియల్ కొంత జిల్లా ఎస్పీ కార్యాలయానికి 200 మీటర్ల దూరంలో స్టాక్ పెడితే ఆ రోడ్డు పనిని అధికారాన్ని అధికారులను అడ్డుపెట్టుకొని ఆపడం జరిగిందని రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాత్రి మంత్రి అనుచరులు జెసిబితో టిప్పర్లు నింపుకొని కంకర తరలిస్తుండగా తమకు సమాచారం అంది తాము అక్కడికి వెళ్లి అడ్డుకోవడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం సామాగ్రిని దొంగలించే టిప్పరు, జెసిబిను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే గంట తర్వాత ఆ టిప్పర్, జెసిబి కనబడడం లేదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి లకు ఉమ్మడి జిల్లాలో వసూళ్లకు పాల్పడుతున్న మంత్రి మీకు కనబడటం లేదా? అని రమేష్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన జ్ఞానాంబిక

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణంలోని జ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మెరిశారు. అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చంద్ర 463, హర్షవర్ధన్ రెడ్డి 463, రీతు 460, తంజుమ్ 460, సాజియా 435, తస్మియా 434, గాయత్రి 488, సయద్ బాషా 482, హర్షిత 468, వసుంధర 463, మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్ లో రెడ్డి సాయిదర్శన్ 985, ఇంద్రజ 984, నజియా 977, షాహినా 976, లక్ష్మీనరసింహ 979, ఆమని 978, వైష్ణవి 979, అర్షా బేగం 955 మార్కులు సాధించి ఔరా అనిపించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కరస్పాండెంట్ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, వెంకటాచలపతి లు శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు తినిపించారు.

సంక్షేమ గురుకుల కళాశాల, నందలూరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నందలూరు : మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుక బడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల, నందలూరు విద్యార్థులు శనివారం వెలువడినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో వారి ప్రతిభను చాటారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 134 మందికి గాను 131 మంది పాస్ అయ్యి 97.9 శాతం ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరంలో 144 మందికి గాను 135 మంది పాస్ అయ్యి 93.54 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ ఎం.పి.సి లో 979 /1000 మార్కులతో కె.జయ లక్ష్మి మరియు బై.పి.సి నందు 979 / 1000 మార్కులతో ఎ.త్రిలోచన , సి.ఇ.సి నందు 952 /1000 మార్కులతో కె.పావనిలు కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఎం.పి.సి లో 459 /470 మార్కులతో ఎ.చంద్ర కళ బై.పి.సి నందు 423 / 440 మార్కులతో ఎన్.పూజిత శ్రీ, సి.ఇ.సి నందు 481/500 మార్కులతో ఎ.లక్ష్మి దేవిలు కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి సిబ్బంది అభినందనలు తెలిపారు.

సంబేపల్లెలో ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు

విశాలాంధ్ర-సంబేపల్లె: గురువారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ, దేవపట్ల గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాలల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, పద్మజ, కృష్ణవేణిలు తెలిపారు. దేవపట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని హేమణి ఎంపీసీలో 959 మార్కులు, జీవితాంజలి బైపీసీలో 965 మార్కులు, మోడల్ స్కూల్ విద్యార్థిని ఆయేషా ఎంపీసీలో 924 మార్కులు, కేజీబీవీ విద్యార్థిని రాధా ఎంఈసీలో 913 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ దేవపట్ల విద్యార్థిని అఖిల ఎంపీసీలో 453/470, జీవితాంజలి బైపీసీలో 432/440, కేజీబీవీ విద్యార్థిని పూర్ణిమ ఎంఇసిలో 433/500 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్ గురుకుల పాఠశాల 96శాతం, సంబేపల్లె మోడల్ స్కూల్ 66 శాతం, కేజీబీవీ 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విశేష కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ విధానాలపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో ట్రాఫిక్ విధానాలపై సీఐ నరసింహులు శనివారం అవగాహన కల్పించారు. ముఖ్యంగా జనసమ్మర్ధమైన ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్సును ఆయన వివరించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆటోలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌నకు అవరోధం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు.

ఇంటర్‌లో ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థినీల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థినీలు ఇంటర్‌లో ప్రతిభ చూపారు. సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరం లో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. వాటి లో ఎంపీసీ గ్రూప్ లో సయ్యద్ ఇమాంబీ 957/1000 బైపీసీ లో షేక్ మోబినా 950/1000 సీఈ సీ లో షేక్ ఫమీహా 921/1000 హెచ్ ఈ సి లో షేక్ సమీరా 608/1000 మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్ లో ఎంపీసీ గ్రూప్ లోషేక్ నఫీసా417/470 బైపీసీ లో షేక్ నూరజహాన్ 425/440 సి ఈ సి లో కే ఎస్ సమీరా 452/500 హెచ్ ఈ సి లో షేక్ మిస్ భా 362/500 మార్కులు సాధించారన్నారు.. అధిక మార్కులు సాధించిన విద్యార్థుల కు అలాగే ఈ ఫలితం కోసం కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రిన్సిపాల్ రవి అభినందనలు తెలిపారు.

మార్కెట్ యార్డు పూర్తి పనులకు నిధులు కేటాయించాలి- సిపిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కలసపాడు, కాశినాయన, బి కోడూరు, పోరుమామిళ్ల ,మండలాల రైతుల చిరకాల కోరిక, ఆరు ఎకరాలలో మూడు కోట్ల రూపాయలు వ్యాయామంతో మార్కెట్ యార్డ్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం చాలా బాధాకరమని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, లు సీపీఐ పోరుమామిళ్ల మండల సమితి బృందంతో మార్కెట్ యార్డును పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పుల్లి వీడు పంచాయతీలోని మార్కెట్ యార్డ్ పనుల బిల్లులు ఇవ్వలేదని, మూడు కోట్ల రూపాయల గాను, 60 లక్షల వరకే డబ్బులు వచ్చాయని కాంట్రాక్టర్లు చెప్పడం జరుగుతుంది. వాస్తవానికి మార్కెట్ యార్డును పరిశీలించగా కంపచెట్లకే నిలయంగా బిల్డింగ్ రూపం కూడా లేకపోయి, మందు బాబులకు అసంఖ్య కార్యకలాపాలకు, నిలయంగా మారి అర్ధంతరంగా పనులు ఆగిపోయి నాలుగు మండలాల రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరుతున్నదన్న సమయంలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయి నిలిచిపోవడం జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రైతుల కు మేలు చేస్తాం ,రైతు బాధలకు పెద్దకొడుకులా ఉండి ఆపదలో ఆదుకుంటాం అని ప్రగల్భాలు పలుకుతున్న పాలక ప్రభుత్వాలకు ఇలాంటి రైతులకు ఉపయోగపడే పనులు , కళ్ళుండి చూడలేని గుడ్డివాడిలా చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలా ఉండకుండా వెంటనే మార్కెట్ యార్డ్ పనులు ప్రారంభించి రైతుల ప్రభుత్వం, దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసమే మా ప్రభుత్వాలు ఉన్నాయని, మాటల్లో కాకుండా పనులు ప్రారంభించి చూపించాలని వారు కోరారు. అలాగే మార్కెట్ యార్డు పూర్తి అయితే రైతుకు పండిన పంట ధాన్యం వర్లీ ,సజ్జ, మిరప, ఒంటి పంటలు పండిన తరువాత ధాన్యం నిలువ ఉంచుకొని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత అమ్ముకుంటే అప్పుడు రైతుకు లాభం చేకూరుతుందని వారన్నారు ఈ విధంగా రైతుకు నిల్వ పెట్టుకోవడానికి మార్కెట్ యార్డ్ పూర్తి అవుతుందన్న సమయంలో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోవడం, మార్కెట్ యార్డుపై పాలక ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులు నిద్రమత్తు వీడి రైతులకు ఉపయోగపడే మార్కెట్ యార్డును కాంట్రాక్టు బిల్లు అందించి, పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో స్థానిక సంస్థ ఎలక్షన్లలో గ్రామ గ్రామాల్లోని రైతులను కోడగట్టుకుని మీరు మార్కెట్ రేట్లు పనులు పూర్తిచేసి పంచాయతీ ఎలక్షన్లకు రావాలని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఇంటర్ ఫలితాలలో' అక్షర ' దే అగ్రస్థానం

విశాలాంధ్ర-వేంపల్లిం వేంపల్లి అక్షర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు మండల స్థాయిలో మొదటి స్థానం సంపాదించారని కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి తెలిపారు. మొదటి సంవత్సరం యం.పి.సి విభాగం లో 445 మార్కులతో వైష్ణవి సుకన్య మండలం ఫస్ట్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం యం.పి.సి విభాగం లో 963 మార్కులతో యస్.పాతిమా , బైపిసి విభాగం లో 956 మార్కులతో వి.వైష్ణవి మండల స్థాయి లో మొదటి స్థానం సాధించారు. మొదటి సంవత్సరం లో యస్.ముబీనా 433 మార్కులతో మండలం లో ద్వితీయ స్థానం తో పాటు 400పైగా 8మంది అమ్మాయిలు సాధించారు. రెండవ సంవత్సరం లో కె.ముత్యాలమ్మ , యస్.అప్సీన్ లు 962 మార్కుతో మండల ద్వితీయ స్థానం తో పాటు 8మంది అమ్మాయి లు 900పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో సంబరాలు జరుపుకున్నారు.

వైద్య కళాశాలలను ప్రైవేట్ పరంచేయాలని నిర్ణయించడం శోచనీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల,ఆదోని,మదన పల్లి, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం,బాపట్ల,నర్సీపట్నం, పెనుకొండ,పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలలను,సంబంధిత ఆసుపత్రులను ప్రైవేట్ పరం చేయాలని, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలను చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్ట కరం, శోచనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యాలు ఎంబీబీఎస్,పీజీ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటాయన్నారు. పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని ఫలితంగా ప్రతిభకు పాడె కట్టడమేఅవు తుందన్నారు.పేదలు ఉచిత వైద్యానికి దూరం అవుతారని ఈ విధానం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు యన్టీఆర్ ఆశయాలకు పూర్తి విరుద్ధం అన్నారు. నూతన వైద్య కళాశాలల లో 50 శాతం సీట్లను బీ,సి క్యాటగిరీలుగా చేస్తూ బీ క్యాట గిరీకి రు 12 లక్షలు,సి క్యాటగిరికి రు 25 లక్షలు ఫీజుగా నిర్ణయిస్తూ జగన్ ప్రభుత్వం 107,108 జీవో లు జారీ చేయగా టిడిపి నాయకులు వ్యతిరేకించారన్నారు. .తాము అధికారంలోకి వస్తే పై జీవో లను రద్దు చేస్తామని,100 శాతం ప్రభుత్వ కళాశాలలు గా నిర్వహిస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. అధికారం లోకి వచ్చాక మాట తప్పి 100 శాతం ప్రైవేట్ పరం చేయాలనుకోవడం గర్హనీయమన్నారు. పై నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ మేధా విజయభేరి

విశాలాంధ్ర - పీలేరు : రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ జూనియర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణానికి చెందిన శ్రీ మేధా జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచారని కళాశాల కరస్పాండెడ్., ప్రిన్సిపాల్ లోకేష్ బాబు పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి డాక్టర్లుగా , ఇంజనీర్లుగా, ఉన్నారని గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలలో పాసై ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని కళాశాల డైరెక్టర్ వై సంజీవ తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పీలేరు: క్రమశిక్షణకు మారుపేరు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పీలేరులో తిరుగులేని విధంగా ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ అంకిత భావం మంచి అలవాట్లు నడవడిక మెరుగైన విద్య అనుభవజ్ఞులైన అధ్యాపకుల చే మెరుగైన విద్య అందించడంలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితలే నిదర్శనమని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని అన్నారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మిట్స్ క్యూ యెన్ ఎక్స్ పై స్క్వేర్ టెక్నాలజీస్‌తో అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె, సమీపం లోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) మరియు క్యూ యెన్ ఎక్స్ పై స్క్వేర్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. విద్యార్థులలోను మరియు అధ్యాపకులలో సాంకేతికత, పరిశోధన మరియు నైపుణ్య అభివృద్ధి చేయుటకు కృషి చేయనున్నట్లు ఆయన అన్నారు. ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డొమైన్‌లలో ఆవిష్కరణలను పెంపొందించడం, పరిశోధన మరియు అభివృద్ధి, పరిశ్రమ-ఆధారిత శిక్షణా కార్యక్రమాలు మరియు అధునాతన సాంకేతిక చొరవలలో ప్రభావవంతమైన అవకాశాలను సృష్టించే భాగస్వామ్య దృష్టితో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అవగాహన ఒప్పందం అత్యాధునిక ప్రాజెక్టులు, జ్ఞాన మార్పిడి, ఇంటర్న్‌షిప్‌లు మరియు విద్యార్థులకు ఆచరణాత్మక అభ్యాస అనుభవాలలో ఉమ్మడి ప్రయత్నాలకు మార్గం సుగమం చేస్తుంది, తద్వారా విద్యాసంస్థ మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్యూ యెన్ ఎక్స్ %ఽ% పై స్క్వేర్ టెక్నాలజీస్ టెక్నాలజీస్ మరియు మిట్స్ ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. వారు ఎంబెడెడ్ మరియు ఆటోమోటివ్ రంగాలలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఆవిష్కరణలను నడిపించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -వల్లూరు : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో పీఎం శ్రీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.సురేష్ బాబు తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జూనియర్ ఇంటర్ విద్యార్థులు 74% ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 81% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఆర్. స్పందన ఎంపీసీ 422, జి.లక్ష్మీదేవి బైపీసీ 406, ఎం మబీన సీఈసీ 433 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎన్. దివ్య సాయి బైపిసి 940, కె.స్పందన ఎంపీసీ 935, డి.శ్యామల సిఇసి 853 మార్కులు సాధించారు విద్యార్థులను ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు:సిఐ

విశాలాంధ్ర- మైలవరం : మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన మైలవరంలో 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనదారులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురి అవుతారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పక ఇరువురు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు,స్టేషన్ సిబ్బంది మరియు వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిటిడి గోమరణాలపై అసత్య ప్రచారం మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అలజడి సృష్టించేందుకు ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తు టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్ర చేస్తున్నారు. టిటిడి గో మరణాలపై భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం మాత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గోశాలలో 100 ఆవులు చనిపోయాయి అని కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం అన్నారు. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్యాప్య వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందన్నారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్మీట్లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఆవుల ఫోటోలు ఇక్కడికి కావు ఎక్కడివో.... వాటిని అడ్డుపెట్టుకొని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కరుణాకర్ రెడ్డి నాస్తికుడిని అని స్వయంగా ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అన్నారు. కరుణాకర్ రెడ్డి టిడిపి చైర్మన్గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీ కుంభకోణం తాళిబొట్ల కుంభకోణం టికెట్లు అమ్ముకోవడం డాలర్లు మాయం చేయడం వంటి దృశ్యాలకు పాల్పడలేదా అంటూ ప్రశ్నించారు కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలను కూడా దారి మళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర మీది కాదా.. అని ప్రశ్నించారు.తిరుపతి కొండపై అసత్య ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను ఐదు కొండలుగా మార్చి కుట్ర చేసింది టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది మీరు కాదా.... అని ప్రశ్నించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించే అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

13న పోరుబాట సదస్సు జయప్రదం చేయండి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ

విశాలాంధ్ర- చెన్నూరు : గత ప్రభుత్వం పెండింగ్ ఆర్థిక బకాయిలను ఏపీజీఎల్ఐ జడ్పీ పిఎఫ్ బకాయిలన్నీ పూర్తిగా ఈ ప్రభుత్వం చెల్లించింది అన్నారు. అయితే మిగిలి ఉన్న ఆర్థిక బకాయిలు 11వ పిఆర్సి బకాయిలు డీఏల బకాయిలు 2022 నుండి ఇఎల్ ఎన్కామ్మెంట్ తదితర బకాయిలు చెల్లించాలని 12వ పిఆర్సి కమిటీ నియమించాలని ఐ ఆర్ 29% ప్రకటించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 13న కర్నూలు యుటీఎఫ్ భవన్ నందు పోరుబాట సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా, చెన్నూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, వీరనారాయణ అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అలాగే గత ప్రభుత్వం ప్రాథమిక విద్య నిర్వీర్యముకు తీసుకువచ్చిన జీవో 117 ను రద్దుచేసి ఈ ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థ తీసుకురావాలనుకోవడం పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని సగం పంచాయతీలో కూడా మాడల్ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేయకపోవడం తగదన్నారు. ప్రతి ఊరి బడిని ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కొనసాగించాలని కోరారు. కావున పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ విషయమే అన్నారు. అయితే గ్రామాలలో ఊరిబడి ఒకటి నుండి ఐదు తరగతులు అలాగే కొనసాగించలన్నారు. కర్నూలులో జరిగే పోరుబాట సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు గ్రామసభ నిర్వహించాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారము అన్ని గ్రామ పంచాయతీ సచివాలయాల్లో గ్రామసభలు నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ఆదివారమే ఆయా గ్రామాలలో డప్పు ద్వారా విషయాన్ని ప్రజలకు తెలియజేపాలని సూచించారు. గ్రామ సభలను నిర్వహించి ఆ ఫోటోలు, వీడియోలను ఈ-గ్రామ స్వరాజ్ లో వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు.

ఘనంగా అక్క మహాదేవి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఉమామహేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం గురు జంగమ వీర శైవ లింగాయితీ సంఘం ఆధ్వర్యంలో అక్క మహాదేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 5 గం?లకు త్రయంబక రుద్ర పారాయణము భక్తులందరిచేత రుద్రాభిషేకం చేయించారు.సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అక్క మహాదేవి చరిత్రను భక్తులకు వివరించారు. మహా మంగళ హారతి అనంతరం మహాప్రసాదము అందజేశారు.

బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించండి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ :పోరుమామిళ్ల గ్రామం, ముస్లిం కోట వీధిలో దాదాపు 1928 వ సంవత్సరం నుంచి ఉర్దూ స్కూల్ నడుస్తున్నదని ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఈ పాఠశాలను మార్చాలని చూస్తుందని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కొని ఎంపీపీఎస్ ఉర్దూ మెయిన్ స్కూల్ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ గారికి పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ ! గత వైసిపి ప్రభుత్వం 117 జీవో ద్వారా 3, 4, 5 తరగతులను గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ నందు చేర్చడం జరిగినదని మిగిలిన 1, 2 తరగతిలో విద్యార్థులు ఇక్కడే ఉన్నారని, ఇప్పుడు ఈ ప్రభుత్వం వారు కొత్త జీవో ద్వారా ఫౌండేషన్ ప్లస్ గా ఉన్న ఈ స్కూల్ ను ఫౌండేషన్ స్కూల్‌గా మార్చుటకు ప్రతిపాదనలు పంపి ఉన్నారని, అలా కాకుండా ఈ స్కూల్ ను బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు శామీర్,ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: ఇంటి, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనరు రాముడు కోరారు. పన్నుల చెల్లింపు విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్ను బకాయిదార్లపై 50శాతం వడ్డీ మాఫీ చేశారన్నారు. బకాయి ఉన్న గృహ యజమానులందరూ ఈ నెలాఖరులోపు పన్నులు చెల్లించి సదరు అవకాశమును సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఏక మొత్తముగా చెల్లించిన 5శాతం రిబేట్ పొందవచ్చును. అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో వెంకటరెడ్డి సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- మదనపల్లె : ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ ఫలితాల్లో శ్రీవెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ గ్రూపులో పట్టణంలోనే ప్రథమ స్థానం సాధించినట్లు కరస్పాండెంట్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు తబసుమ్ 465, సమీన 464, లక్ష్మీ కుమార్ రెడ్డి 463, సాయి దీక్షిత్ 463, అజయ్ కుమార్ 462, నిమ్రా 461, అఫ్సాన్ బేగ్ 461, జితేశ్వర్ 461, పవన్ తేజ 461, తరుణ్ కుమార్ 461, హితేష్ 460, అరాఫత్ 460, శ్రీజ 460, రుహినాజ్ 460, రోహిత్ 460 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. అదే విధంగా రెండో సంవత్సరం బైపిసి, ఎంపీసీ గ్రూపుల నందు కూడా ప్రథమ స్థానం సాధించారు. ఎంపీసీ నందు దేవదీప్య సాయి 1000 మార్కులకు గాను 987, బైపిసి నందు రోహిణి సుహేలా 986 మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా మల్లికార్జున 985, ఆల్మాష్ 984, బాలనాగహాసిని 985, మిథున్ హరిహరన్ 984, అస్మా 983, నవ్యశ్రీ 982, జవహర్ ఫాతిమా 981, గంగోత్రి 980, తనుశ్రీ 980 మార్కులతో ఆల్ టైం రికార్డు సాధించారన్నారు.ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు.

ఇంటర్ ఫలితాలలో కె.వి పల్లె జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పీలేరు: కేవీ.పల్లి మండలం లోని వగళ్ల నందు తమ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారని ప్రిన్సిపాల్ శ్రావణి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాలలో 34 మంది విద్యార్థులు కాలు 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనరని తెలిపారు ద్వితీయ సంవత్సరంలో 27 మంది విద్యార్థులకు 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100% సాధించారని తెలిపారు మొదటి సంవత్సరంలో 94% రెండవ సంవత్సరంలో 100% ఉన్నారు బైపీసీలో నిత్యశ్రీ 961 గంగోత్రి 942 పల్లవి 928 ప్రథమ సంవత్సరంలో బైపీసీ విభాగము నందు 417, 411, 406 మార్కులు సాధించాలని తెలిపారు. కళాశాల అధ్యాపకులకు తల్లిదండ్రులకు విద్యార్థులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కేబుల్ వైర్లను దొంగతనం చేస్తున్న దొంగల ముఠా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ, 23వ వార్డు పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి పెద్ద సంఖ్యలో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. పొలాల్లో పంటకు నీరు పెట్టుకునే సమయంలో స్టార్టర్ వద్ద కేబుల్ లను కట్ చేసి ఎత్తుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు నష్టం కలిగించేలా దొంగతనానికి పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకొని రైతులకు న్యాయం పోలీసులను కోరారు.

బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో అగ్రస్థానం

విశాలాంధ్ర-చెన్నూరు : బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు 2025 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. ఈ సంవత్సరం మొత్తం 174 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పలువురు విద్యార్థులు అత్యున్నత మార్కులతో రాష్ట్ర స్థాయిలోనూ ప్రాతినిధ్యం వహించే స్థాయిలో ఫలితాలు సాధించారు. ఎంపిసి టాపర్లు: ఎ. తుషిత 465/470 మార్కులతో సి.లిఖిత రెడ్డి 465/470 మార్కులతో కాలేజ్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించింది. బైపిసి టాపర్ జి. ఉస్మాన్ 436/440 మార్కులతో మెరుగైన ప్రతిభను కనబరిచాడు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషిని మాత్రమే కాదు, బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ అధ్యాపకుల శ్రమ, మేనేజ్‌మెంట్ యొక్క గైడెన్స్, మరియు తల్లిదండ్రుల మద్దతును స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. చైర్‌పర్సన్ శ్రీమతి సరస్వతమ్మ మాట్లాడుతూ, "మా విద్యార్థులు సాధించిన ఫలితాలు ఎంతో గర్వకారణం. వారి భవిష్యత్తుకు ఇవి ఒక బలమైన పునాది అవుతాయి" అన్నారు. కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి ఈ ఫలితాలు మా అధ్యాపకుల అంకితభావం మరియు చిత్తశుద్ధి పఠనా విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రతీ విద్యార్థి వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకొని చదివేలా చేసిన టీచర్ల కృషి అభినందనీయం." డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్ వ్యాఖ్యానిస్తూ, "ఇది మా మొదటి బ్యాచ్ అయినా, ఇటువంటి ఫలితాలు రావడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది భవిష్యత్తులో మరింత గణనీయమైన విజయాలకు నాంది" అన్నారు. ప్రిన్సిపాల్ బషీర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను హృదయపూర్వకంగా అభినందించారు.

వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి

కడప ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ నిరసనలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశ సమైక్యతకు, మత స్వేచ్ఛకు తూట్లు పొడుస్తూ అర్ధరాత్రి తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్ట సవరణలను నిరసిస్తూ శనివారం సిపిఐ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా కడప ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణలు ప్రతిపక్షాల సూచించిన మేరకు ఏ ఒక్కటి పరిగణన లోకి తీసుకోకుండా మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా పార్లమెంట్ లో అర్ధరాత్రి బిల్లును ఆమోదింపచేసుకున్నదని, ఉభయ సభలనూ బుల్డోజ్ చేసిందని విమర్శించారు. దేశంలో మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ..దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం విభజించి పాలించు విధానాన్ని అనుసరిస్తూ మైనారిటీ వ్యతిరేక రాజకీయాలను అవలంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.బడా గుత్తేదారుల కోసం భూ సేకరణ లక్ష్యంగా సాగే ప్రయత్నమన్నారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సమయంలో వక్ఫ్ బోర్డు డబ్బును మైనారిటీల సాధికారత కోసం వినియోగిస్తామని బీజేపీ నేతలు బూటకపు హామీలు ఇచ్చారని చెబుతూ మౌలానా ఆజాద్ స్కాలర్షిప్ పథకాల కింద మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్పు ఆపేయడం దారుణమన్నారు. కడపలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు కేసులు పెట్టి జాకీర్ హుస్సేన్ ను జైలుకు పంపారని ఇవన్నీ మైనారిటీలను భయపెట్టడానికి కాకపోతే మరెందుకన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ టిడిపి ,జనసేన ఎంపీలు ఉభయ సభల్లోనూ, ప్రతిపక్ష పార్టీ వైసిపి ఎంపీలు రాజ్యసభలోనూ వక్ఫ్ సవరణల బిల్లుకు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు యల్. నాగ సుబ్బారెడ్డి, యం వి సుబ్బా రెడ్డి, నగర సహాయ కార్యదర్శి కేసీ బాదుల్ల, ఇన్సాఫ్ నాయకులు గౌస్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్ , మనోహర్ రెడ్డి, బ్రహ్మం,మల్లికార్జున,మునెయ్య, లింగన్న,భాగ్యలక్ష్మి, ఆర్. బాబు,ప్రభాకర్, హుస్సేన్, శివ నాగేంద్ర, ప్రదీప్, చంద్రశేఖర్ రెడ్డి, పకీరప్ప, చంద్రపాల్, భాష, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినిలు ప్రతిభ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో జమ్మలమడుగు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.సంధ్య తెలిపారు. హెచ్.ఈ.సి గ్రూపు మొదటి సంవత్సరంలో కె.మణికుమారి 500 మార్కులకు గాను 471 మార్కులు, పి. దివ్యవాణి 440 మార్కులకు గాను 389 మార్కులు,అలాగే బైపీసీ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు గాను వి.హరిప్రియ 886,బి.సుప్రజ 859, కె.భూదేవి ప్రియ 846 మార్కులు, ఎంపీసీ రెండవ సంవత్సరంలో కె.అజీజన్ 1000 మార్కులకు 869 మార్కులు, హెచ్.ఈ.సి రెండవ సంవత్సరంలో కె. గుర్రమ్మ 1000 మార్కులకు గాను 839 మార్కులు సాధించినట్లు ఆమె వివరించారు. పరీక్షా ఫలితాల్లో రెండవ సంవత్సరం నందు 48.54%, మొదటి సంవత్సరంలో 19 శాతం మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సంధ్య తెలిపారు. వచ్చే ఏడాది మరింత మెరుగ్గా ఫలితాలు సాధించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జమ్మలమడుగు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ జి. జయ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ మొదటి సంవత్సరంలో బి. పూర్ణనంద్ 470 మార్కులు గాను 457మార్కులు, బైపిసి మొదటి సంవత్సరంలో ఆంజనేయులు 440 మార్కులకు గాను 387 మార్కులు, సిఇసి మొదటి సంవత్సరంలో చిన్న ఓబులేసు 500 మార్కులకు గాను 424 మార్కులు, రెండవ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ గ్రూప్ నందు పి.రాజేష్ 1000 మార్కులకు గాను 897 మార్కులు, సీఈసీ గ్రూప్ నందు డి.అనిల్ కుమార్ 1000 మార్కులకు 897 మార్కులు సాధించినట్టు ఆయన తెలిపారు. సాధారణ ఫలితాలతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ఇంటర్ తో పాటు నీట్, ఎంసెట్ కు విద్యార్థులను ప్రిపేర్ చేస్తున్నామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. అలాగే 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఇంటర్ లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు చేరాలని ప్రిన్సిపల్ జయ సుబ్బారెడ్డి తెలిపారు.

సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల విజయ దుందుభి

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన జమ్మలమడుగు విద్యార్థులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.విద్యార్థులు ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ అన్ని గ్రూపుల లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులతో పాటు టౌన్ స్థాయిలోనూ సత్తా చాటారు అని అన్నారు.మట్టిలో మాణిక్యాలాంటి తమ విద్యార్థుల ప్రతిభతో కళాశాల జమ్మలమడుగులోను, రాష్ట్రంలో 5వ,7వ,9వ స్థానాలలో నిలిచామన్నారు ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో హెచ్. హాసిని భాయ్ 464 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించి కళాశాల కీర్తిని చాటింది అని తెలిపారు.అదే గ్రూపులో జి. సహస్ర 462 మార్కులతో 7వ ర్యాంకు మరియు సి. మమత 460 మార్కులతో 9వ ర్యాంకు సాధించి సత్తా చాటారు అని పేర్కొన్నారు. సిఇసి విభాగంలో లహరి 465 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంక్‌ను సాధించింది అని తెలిపారు.సెకండ్ ఇయర్ ఫలితాల్లోనూ విద్యార్థులు తమ సత్తాను నిరూపించారు. ఎంపీసీలో కె. సర్వజ్ఞ 987 మార్కులతో టౌన్ ఫస్ట్ స్థానంలో నిలిచామన్నారు. బైపిసిలో భావన 972 మార్కులు, ఏ. గురు లలిత 971 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.అదేవిధంగా జి. లావణ్య 933 మార్కులతో ఉత్తమ ఫలితం సాధించారు. విద్యార్థుల యొక్క అంకితభావం, కృషి మరియు అధ్యాపకుల యొక్క నిరంతర ప్రోత్సాహం వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ ఘన విజయం సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల యొక్క ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

విద్యా బుద్ధులు తోపాటు క్రమశిక్షణ తప్పనిసరి:ఎంఈవో



విశాలాంధ్ర -సుండుపల్లె :విద్యార్థినీ విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని చైతన్య స్కూల్లో నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. చిన్నప్పటినుండి క్రమశిక్షణ ఆటపాటలతో కూడిన విద్యను అందించడం వలన విద్యార్థిని విద్యార్థులకు విద్య పైన ఆసక్తి పెరుగుతుందని తెలియజేశారు. మారుమూల మండలంలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ రెడ్డయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ప్రాధాన్యత:డిఎస్పీ

విశాలాంధ్ర- మదనపల్లె : శాంతిభద్రతల పరిరక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మదనపల్లె నూతన డిఎస్పి ఎస్.మహేంద్ర తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న డిఎస్పీ కొండయ్య నాయుడు బదిలీపై సిఐడికి వెళ్లడంతో పోలీస్ గ్రేహౌండ్స్ లో ఉన్న ధర్మవరం కు చెందిన మహేంద్ర కు మదనపల్లె డిఎస్పీ గా డీజీపీ పోస్టింగ్ ఇచ్చారు. శనివారం డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మహేంద్ర విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడ్డానికి సబ్ డివిజన్ పరిధిలోని అందరి పోలీస్ అధికారులతో సమావేశమై ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ ప్రాంతం తనకు కొత్త అని త్వరలోనే పరిస్థితులను అవగాహన చేసుకుని ఈ వాతావరణానికి అనుకూలంగా తమ విధులను రూపొందించుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్

జిల్లా ఇన్చార్జ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర -రాజంపేట: దశాబ్ద కాలంగా నిధులు రాక అసంపూర్తిగా ఉన్నటువంటి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి జర్నలిస్టుల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ముందుగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రెస్ క్లబ్ కు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అయితే కొంతమేరకు నిధులు కేటాయించడంతో పనులు మధ్యలోనే ఆగిపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా కాంట్రాక్టర్ కు బిల్లులు మంజూరి కాకపోవడంతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను మంజూరి చేయడంతో పాటు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వక కార్యదర్శి మండ్ల శ్రీహరి, ఉదయగిరి కళ్యాణ్, నరసింహులు, చిన్న, రవి, చంద్రశేఖర్, జ్యోతి సాయి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ : క్రమ శిక్షణ నైతిక విలువలో ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని తద్వారా ఉన్నత స్థితికి చేరుతారని యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామిరెడ్డి అన్నారు.మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, వైవీయూ జాతీయ సేవా పథకం విభాగం-9 ఆధ్వర్యంలో "విద్యార్థులు నైతికవిలువలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 1976లో 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రాథమిక విధులలో ప్రతి భారతీయుడు మానవతా విలువలు కలిగి ఉండాలని పొందుపరిచారని గుర్తు చేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డా.ఎ. రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 500 మానవతా బాడీ ఫ్రీజర్లు, మానవతా శాంతి రథాలు ఉచితంగా ఈ సంస్థ తరుపున ఉన్నాయన్నారు. మానవతా సంస్థ సభ్యులు కె .గోపి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ వాలంటీర్లకు రూ.1000 నగదు బహుమతి, షీల్డ్ ,సర్టిఫికెట్ ప్రదానం చేశారు. వైవీయూ జాతీయ సేవా పథకం-9 విభాగ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు, ఎంసీఏ బీవోఎస్ చైర్మన్ డా. బి. రెడ్డయ్య సిలబస్లో హ్యూమన్ వాల్యూస్ అండ్ ఎథిక్స్ ఒక సబ్జక్ట్ గా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం కృషి చేస్తోంది: మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోంది. ప్రతి నియోజకవర్గంలో కలెక్టర్ జెసి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అక్కడికి వీఆర్వోలు, వీఆర్ఏ, విఎస్ తదితర రెవెన్యూ సిబ్బందిని పిలిపించి సమస్యల పై చర్చించి శాశ్వత పరిష్కార మార్గాలు చూపి ప్రభుత్వ గౌరవాన్ని కాపాడాలి. గత ప్రభుత్వంలో రెవెన్యూపరంగా రికార్డులన్నీ తారుమారయ్యాయి. రెవిన్యూ శాఖలో రికార్డులన్నీటిని పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో పునరావాసం కోసం మంజూరు చేయాల్సిన రూ. 6.50 కోట్లు నిధులు విడుదల చేయాలి. అలాగే రాయచోటి రింగ్ రోడ్డు వద్ద గుంతల వల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న సమస్యకు పరిష్కారం చూపి త్వరితగతిన రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు కృషి చేయాలి. వెలిగల్లు నుంచి రాయచోటి నియోజకవర్గం మొత్తానికి రూ.290 కోట్లతో నీటి సరఫరాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. దీనికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఆరు మండలాలకు సంబంధించిన డీపీఆర్ ను త్వరగా పూర్తిచేసి పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేయాలన్నారు. అన్నమయ్యను రాయచోటి జిల్లా కేంద్రంగా గత ప్రభుత్వం ప్రకటించినా గడచిన నాలుగేళ్లలో ఎక్కడ కూడా ఒక్క శాశ్వత భవనాన్ని ఏర్పరచలేదు. నియోజకవర్గానికి రూ.6.50 కోట్లు మంజూరు చేసినందుకు ఆర్ అండ్ బి శాఖకు చెందిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, మరొక రూ. 5 కోట్లు కేటాయిస్తే నియోజకవర్గంలోని అన్ని రోడ్లు బాగు చేసుకుంటామని పేర్కొన్నారు. అలాగే పంచాయతీ పరిధిలోని రోడ్లను కూడా బాగు చేసుకుంటే, ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ప్రజలలో కూడా మంచి అభిప్రాయం ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతి

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రూ. 10కోట్లు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, అర్చకులు కేసరి స్వామి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటస్వామిలు కోరారు. ఆ మేరకు వారు కడప జిల్లా బద్వేలు పట్టణానికి విచ్చేసిన మంత్రి ఆనం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని వారు ఘనంగా సత్కరించారు. నిధుల విషయములో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

బుగ్గవంక వాగులో జంగిల్ క్లియరెన్స్

పనులను ప్రారంభించిన రెడ్డప్పగారి మాధవి, శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బుగ్గ వంక సుందరీ కర్ణ పనులను కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగర అభివృద్ధి చేయాలన్న ఒకే ఒక్క ప్రధాన హామీతో మేము ఎన్నికల్లో మా మేనిఫెస్టో రూపొందించాము. అందులో భాగంగా బుగ్గవంక వాగు దాని పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చేసే పనులను ప్రారంభించామన్నారు. నెల రోజుల క్రితం వాగుకి ఆనుకుని ఇరువైపులా గల రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నేడు వాగులోఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన కంప చెట్లు, చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించే పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మన జిల్లా నుంచి ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకులు అసలు బుగ్గవంక వాగుని అభివృద్ధి చేయాలి, ప్రజలకు వరదల బారి నుంచి రక్షణ కల్పించాలన్న చర్యలు చేపట్టకపోవడం విచారకరం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేము ఇచ్చిన హామీల్లో భాగంగా ఈరోజు బుగ్గ వంక వాగు జంగిల్ క్లియరెన్స్ ప్రారంభించాము, త్వరలోనే దాని పూర్తి చేసి, బుగ్గ వంక వాగుని ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దేలా చేసి, కడప నగరాన్ని వరద బారి నుంచి రక్షించడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు దోమల బెడద, పందుల బెడద లేకుండా చూస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన సంధ్య

సిఈసీ విభాగంలో స్టేట్ ఫేపర్

విశాలాంధ్ర-నందలూరు : ఆంధ్ర రాష్ట్రంలో శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సిఈసి రెండవ సంవత్సరంలో ప్రతిభ చాటి నందలూరు కీర్తి ప్రతిష్టతలను నారాయణ రెడ్డి గారి సంధ్య మరోసారి పెంపొందించింది. నందలూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శ్రీకాంత్ రెడ్డి, రోజా దంపతుల కుమార్తె అయిన సంధ్య ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1000 / 975 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 548 మార్కులతో మండల టాపరుగా నిలిచిన సంధ్య పిదప రాజంపేట నలంద జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూపులో చేరింది. రాష్ట్రస్థాయి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన సంధ్యను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, మండలంలోని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ గ్రూప్స్ ప్రిపేర్ అయ్యి ఐఏఎస్ కావాలన్నదే తన లక్ష్యం అని పేర్కొంది.

చిన్నారుల మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కడప అర్బన్ చైర్మన్ ముక్కారూపానందరెడ్డి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: నియోజకవర్గంలోనిచిట్వేల్ మండలంలోని ఎం రాచపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు ఆడుకుంటూ ఆడుకుంటూ దురదృష్టవశాత్తు నీటి కుంటలో పడి చిన్నారులు చొక్కా రాజుదేవ (7), చొక్కా రాజు (7), రెడ్డిచర్ల యశ్వంత్ (7)వయసు గల ముగ్గురు చిన్నారులు ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, చైర్మన్ ఇద్దరు హుటాహుటిన ఎం రాచపల్లి లోని చిన్నారుల నివాసాలకు వెళ్లి మృతదేహాలపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల మృతి కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,తనయులు సింగమాల చరణ్,పిఎస్ వేణు తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, సంగరాజు రవికుమార్ రాజు, సూరపురాజు శ్రీధర్ రాజు,సిఐ పసుపుల వెంకటేశ్వర్లు,ఎస్ఐ రఘురాం,రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.